క్లుప్తంగా

పట్టణ ప్రగతితో అభివృద్ధి



వర్ధన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పట్టణ ప్రగతి ద్వారా మున్సిపాలిటీలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని వర్ధన్నపేట 9వ వార్డు కౌన్సిలర్ మంచాల రామకృష్ణ అన్నారు. ఆదివారం 9వ వార్డు రజక కాలనీలో సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్ దృష్టికి కాలనీలో ఉన్న సమస్యలను తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి పట్టణ ప్రగతి నిధుల ద్వారా అభివృద్ధి పనులను మంజూరు చేశారన్నారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరెల్లి నాగార్జున్, సతీష్, జగన్, ప్రభాకర్, కుమార్, శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తిహవేలిలోని ప్రసిద్ధ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో హైదరాబాద్‌లోని నిమ్స్ లైజనింగ్ అధికారి, రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మార్త రమేశ్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పురుషోత్తమాచారి ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



గీసుకొండ : మండలంలోని కాంగ్రెస్‌తో పాటు పలు పార్టీలకు చెందిన సుమారు 300 మంది కార్యకర్తలు, నాయకులు ఆదివారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గీసుకొండ, మనుగొండ, ఎలుకుర్తి, గట్టుకిందపల్లె, రాంపూర్, మచ్చాపూర్, గొర్రెకుంట గ్రామాల నుంచి బీఆర్ఎస్‌లో చేరారని ఆ పార్టీ నాయకులు తెలిపారు. జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత



వర్ధన్నపేట : విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా అన్నారు. ఆదివారం మండలంలోని ల్యాబర్తి గ్రామంలో యువజన సంఘాల సభ్యులకు క్రికెట్ కిట్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేసి మరింత బలోపేతం చేశారన్నారు. క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు ఉల్లాసాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ బాబు, యువకులు పాల్గొన్నారు.

మిరప పంట క్షేత్ర ప్రదర్శన



దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు నల్ల రాజిరెడ్డి సాగు చేసిన మిరప తోట ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ అధిక దిగుబడులు ఇచ్చే విధంగా ఉండటంలో రైతు మిత్ర సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి తోట పండించిన విధానాన్ని తోటి రైతులకు వివరించారు. కార్యక్రమంలో మహ్మద్ మగ్బూల్, నాగరాజు, మహేందర్, సతీష్, రాము, సర్పంచ్ పెండ్యాల మమతారాజు, ఉప సర్పంచ్ జంగ రాజిరెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గుడిపెల్లి జనార్దన్‌రెడ్డి వివిధ గ్రామాల అభ్యుదయ రైతులు సభ్యులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ కీర్తినగర్‌లో పేకాట ఆడుతున్న పవన్, సాయిచరణ్ ఇద్దరిని గుర్తించి వారి నుంచి రూ.1,390 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆదివారం గీసుకొండ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజు తెలిపారు.వీరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

గీతకార్మికుడికి గాయాలు

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కోల గోపి వృత్తిలో భాగంగా ఆదివారం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి



సంగెం: సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ తదితరులు



ఖానాపురం: రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం : నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా చేపడుతున్న సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని బుధరావుపేట, ధర్మారావుపేట గ్రామాల మధ్య చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నర్సంపేట నియోజకవర్గానికి 110కిలో మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశారన్నారు. అన్ని గ్రామాల్లో నిర్మాణ పనులు ప్రారంభమై వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. గ్రామాలు, తండాల్లో సీసీ, బీటీ రోడ్లు పూర్తి స్థాయిలో నిర్మించడానికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కో ఆప్షన్ మెంబర్ మస్తాన్, వెన్ను పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

15 రోజుల్లో నీరందించాలి: ఎమ్మెల్యే ధర్మారెడ్డి

సంగెం : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి 15 రోజుల్లో ఇంటింటికి మిషన్ భగీరథ నీరందించాలని లేకుంటే చర్యలు తప్పవని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశించారు. ఆదివారం మండలంలోని పల్లారుగూడ, మొండ్రాయి, ముమ్మడివరం గ్రామాల్లో మచ్చాపూర్–చెన్నారావుపేటలో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. పల్లారుగూడ, మొండ్రాయి గ్రామాల్లో రూ.20 లక్షల చొప్పున మహిళా సంఘాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మొండ్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యేకు గ్రామస్తులు పైపులైన్లు అస్తవ్యస్తంగా వేయడం వల్ల కొన్ని వార్డులకు నీరందడం లేదని దృష్టికి తీసుకుని రావడంతో పంచాయతీ కార్యదర్శి జనార్దన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేత కాకపోతే లీవ్‌లో వెళ్లాలని ఆదేశించారు. గ్రామంలోని వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ కలిసి అధికారులు వస్తారని పనులు పూర్తి చేసి నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. గ్రామాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులకు మహిళలు, యువకులు బుద్ధి చెప్పాలన్నారు. వచ్చే ఏప్రిల్ నాటికి అభయహస్తం లబ్ధిదారులకు వడ్డీతో సహా నగదు ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.

బీజేపీకి గుణపాఠం తప్పదు..

దేశంలోని ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు కేసీఆర్ అమలు చేస్తు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని గద్దె దించాలని జాతీయ రాజకీయాల్లో దూసుకెళ్తున్నారని రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. కుల, మత రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీజేపీకి ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కక్కెర్ల కుమారస్వామి, మెరుగు మల్లేశం, గూడ కుమారస్వామి, ఇజ్జగిరి స్వప్న, ఎంపీటీసీ రాణి మొగిలి, పీఆర్ డీఈ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

● ఎమ్మెల్యే అరూరి రమేష్



క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

పర్వతగిరి : గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణిస్తూ మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఫౌండేషన్ సెక్రటరీ విశాల్‌తో కలిసి ఆదివారం టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువతను క్రీడా రంగంలో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంతో మంది నిరుపేదలు, విద్యార్థులు, క్రీడాకారులకు ఆర్థికంగా అండగా నిలువడం జరిగిందన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో వేలాది మంది నిరుపేదలకు నిత్యావసరాలతో పాటు సాయం అందించిందని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో భోజన వసతితో వంద రోజుల పాటు ఉచిత శిక్షణను 2018, 2022ల లో సుమారు 4వేల ఉద్యోగార్థులకు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగాలలో కూడా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని అనేక సందర్భాల్లో మెగా జాబ్ మేళాలు నిర్వహించామన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు చేయూత అందించడమే కాకుండా ఉపాధ్యాయులు, చర్చి పాస్టర్లు, వివిధ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ గౌరవిస్తోందన్నారు. ఇందులో భాగంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు క్రీడా రంగంలో సైతం ప్రోత్సహించాలనే సంకల్పంతో క్రికెట్ టోర్నమెంట్ చేపట్టినట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి రూ.1లక్ష, రెండో మహుమతి రూ.50వేలతో పాటు సూపర్8కు అర్హత సాధించిన ప్రతీ టీంకు(ఫైనల్‌కు అర్హత సాధించిన టీంలు) మినహా) రూ.10వేల నగదు ప్రోత్సాహాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లూనావత్ కమలపంతులు, జెడ్పీటీసీ సింగ్‌లాల్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ప్యాక్స్ చైర్మన్ మనోజ్ గౌడ్, రైతు సమితి కో ఆర్డినేటర్ చిన్న శ్రీనివాస్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సర్వర్, చింతపట్ల సోమేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, ఏఎంసీ డైరెక్టర్‌లు రతన్‌రావు, ఏకాంతం గౌడ్, ఏజీఎఫ్ నిర్వాహకులు కాట్రోజు రాజుయాదవ్, కోయాడ రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, వినయ్, బీఆర్ఎస్ యూత్ నాయకుడు గూడ నరేందర్, బూర శ్యాం, నాయకులు బొట్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

మత్తడిపై పొంచిఉన్న ప్రమాదం

● పట్టించుకోని అధికారులు
● ఆందోళనలో ప్రయాణికులు



ఎల్లూగర్‌రంగంపేట చెరువు మత్తడి కం రోడ్డుపై ప్రమాదకరంగా గుంత

సంగెం : అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది. మండలంలోని ఎల్లూగర్‌రంగంపేట చెరువు మత్తడి కం రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. వానాకాలం ప్రారంభం నాటి నుంచి చెరువు మత్తడి ఉధృతంగా ఉండడంతో రోడ్డు మరింత ధ్వంసమైంది. మత్తడి నీటి ప్రవాహంలో ప్రయాణించిన వాహనదారులకు గుంతలు కన్పించక పలువురు ఆస్పత్రి పాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. కాగా నవంబర్‌లో ఆకస్మాత్తుగా మత్తడి కం రోడ్డు కుంగిపోయి పెద్ద గుంత ఏర్పడింది. దీంతో ఈ మార్గం గుండా ప్రయాణించాలంటేనే వాహనదారులు బెంబేలేత్తి పోతున్నారు. గుంత ఏర్పడి మూడు నెలలైనా దాన్ని పూడ్చడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గుంత వద్ద ఎలాంటి హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయకపోవడం ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఈ రోడ్డుపై సంగెం మండలంలోని పలు గ్రామాలతో పాటుగా గీసుకొండ, చెన్నారావుపేట, నర్సంపేట తదితర మండలాలకు నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చివేసి ధ్వంసమైన సీసీ రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

యువత సమాజసేవలో ముందుండాలి



సర్టిఫికెట్ అందజేస్తున్న ఏసీపీ సంపత్‌రావు

చెన్నారావుపేట : యువత సమాజసేవలో ముందుండాలని ఏసీపీ సంపత్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని పాపయ్యపేట పంచాయతీ ఆవరణలో ఆదివారం సన్నీ యువసేన ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు రక్తదానం చేశారు. స్థానికులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నీ యువసేన ఫౌండర్ సాయి రతన్ బృందాన్ని ఆయన అభినందించారు. మదూరి అఖిల్‌గౌడ్, ఎస్సై తోట మహేందర్, సర్పంచ్ ఉప్పరి లక్ష్మీ, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మొగిళి రమా కేశవరెడ్డి, ఉప సర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు, గుడ్ షఫర్డ్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, సంఘం నాయకులు ఉన్నారు.

‘అభివృద్ధికి పాటు పడతా’



ఎమ్మెల్యేను శాలువాతో సత్కరిస్తున్న బాధ్యులు

నర్సంపేట : సంక్షేమంతో పాటు సామాజిక అభివృద్ధికి పాటు పడతానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నియోజకవర్గ పద్మశాలీ కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొందరి స్వార్థపూరిత కుట్రల వల్ల కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ ప్రక్రియ ఆలస్యం అయిందన్నారు. అయినప్పటికి మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృషితో నర్సంపేట నియోజకవర్గంలోని కుల సామాజిక వర్గాలకు ఆత్మగౌరవ భవనాల మంజూరు సాధ్యమైందని తెలిపారు. కార్యక్రమంలో రుద్ర ఓం ప్రకాశ్, బాల్నె సర్వేశం, కూచన శ్రీనివాస్, శ్రీరాముల శంకరయ్య, నామాల సత్యనారాయణ, స్వరూప, అనిత, శ్రీరాముల కోటేశ్వర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

లాకర్ బహూకరణ



సంగెం : మండలంలోని లోహిత, షాపూర్ గ్రామాల్లోని శ్మశానవాటికలకు అస్తికలు భద్రపరచుకునే లాకర్లను తీగల ట్రస్ట్ ఆధ్వర్యంలో బహూకరించారు. మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన తీగల రవీందర్‌గౌడ్ జ్ఞాపకార్థం కుమారుడు హైకోర్టు న్యాయవాది తీగల రాజేష్‌గౌడ్ లాకర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాగినేని జ్యోతి, సట్ల రాజు, ఎంపీటీసీ అడ్డగట్ల దుర్గారావు, సొసైటీ చైర్మన్ దొమ్మాటి సంపత్‌గౌడ్, తీగల జీవన్‌గౌడ్, నాయకులు జితేందర్ రావు, రఘు, జగన్నాథం, సుదర్శన్‌గౌడ్, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు రక్షణ కల్పించాలి

గూడూరు : మండలంలోని సీతానగరం శివారు ప్రాంతంలోని రైతులు పండించే మొక్కజొన్న, పచ్చజొన్న పంటలకు అడవి పందుల నుంచి రక్షణ కల్పించాలని స్థానిక రైతులు కోరుతున్నారు. ప్రతీ సంవత్సరం ఎంతో కష్టపడి పండిస్తున్న మొక్కజొన్న ఇతర పంటలు చేతికొచ్చే సమయానికి అడవి పందులు ధ్వంసం చేస్తున్నాయని వారు అన్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి అడవి పందులు పంట చేలపైకి రాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని రైతులు రమణారెడ్డి, సురేందర్ రెడ్డి కోరుతున్నారు.

సంక్షేమ ఫలాలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి రెడ్డి

నల్లబెల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెడ్లలోని పేదలందరికి సంక్షేమ ఫలాలు అందించాలని రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్య, ఉద్యోగాల్లో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల పేదల కోసం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పాలకులు పారదర్శకంగా అమలు చేయాలని ఆయన కోరారు. త్వరలోనే సంఘం భవన నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు మల్లాడి జయపాల్ రెడ్డి, ఇట్టే కృష్ణారెడ్డి, కాసర్ల నర్సింహారెడ్డి, అబ్బు జయపాల్‌రెడ్డి, మోరాల మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘ఏసీడీ’ పేరుతో అదనపు భారం

పరకాల : ఏసీడీ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం మోపుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ విమర్శించారు. ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కరెంట్ కోతలు, ఏసీడీ చార్జీలకు నిరసనగా పట్టణంలోని విద్యుత్‌శాఖ ఏఈ కార్యాలయం ఎదుట ఆదివారం ధర్నా నిర్వహించారు. ఎండిపోయిన వరికొయ్యలతో రైతులతో కలిసి ఆ పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. అనంతరం ఏఈ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడమే కాకుండా విద్యుత్ వినియోగదారులపై ఏసీడీ చార్జీల పేరిట పెనుభారం మోపుతోందని మండిపడ్డారు. విద్యుత్ కోతలు విధిస్తూనే దోపిడీకి పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఏసీడీ చార్జీలను రద్దు చేయాలని, కరెంట్ కోతలతో రైతులను ఇబ్బందుల పాలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

వివాహిత ఆత్మహత్య



త్రిష(ఫైల్)

చెన్నారావుపేట : వ్యవసాయ బావిలో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని అక్కల్‌చెడ శివారు హర్యానాయక్ తండాలో ఆదివారం చోటుచేసుకుంది. ఇదే తండాకు చెందిన ఇస్లావత్ రూప్ల–పోరి దంపతుల కుమారుడు తిరుపతితో మండలంలోని కాల్‌నాయక్ తండాకు చెందిన లావుడ్యా భద్రు, చీని దంపతుల కుమార్తె త్రిష (23)తో రెండేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఆరు నెలల పాప ఉంది. తిరుపతి పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. భార్య భర్తల మధ్య ఆదివారం ఉదయం గొడవ జరిగింది. దీంతో మనస్థాపానికి గురైన త్రిష ఇంటి వెనకాల ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. చుట్టుపక్కల వారుగమనించి పోలీసులకు సామాచారం అందించడంతో అగ్నిమాపక శాఖ ఎస్ఎఫ్ఓ జైపాల్‌రెడ్డి, ఎల్ఎఫ్ వీరన్న, సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో బావిలో నుంచి మృతదేహాన్ని బయటికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతురాలి తండ్రి భద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



సాయం చేస్తున్న అంబేడ్కర్ సంఘం నాయకులు

రాయపర్తి : మండలకేంద్రానికి చెందిన ఐత గౌరి రాములు ఇటీవల మృతిచెందాడు. అంబేడ్కర్ సంఘం నాయకులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.8వేల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఐత రాంచందర్, సంఘం అధ్యక్షుడు ఐత సంపత్, ఐత నల్ల యాకయ్య, ఐత ఉప్పలయ్య, పీరని యాకన్న, సంపత్, మల్లయ్య, ఎల్లయ్య, రాకేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన కోడం స్వామి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కాగా బీజేపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి స్వామి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.8,000ల సాయం అందించారు.

పరామర్శ

దుగ్గొండి : మండలంలోని చాపలబండకు చెందిన తోకల శ్రీనివాసరెడ్డి కుమారుడు వినయ్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈమేరకు బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌రజిత, ఎంపీటీసీ పిండి కుమారస్వామి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గీసుకొండ: సమ్మేళనంలో పాల్గొన్న ఎలుకుర్తి పాఠశాల పూర్వ విద్యార్థులు



దుగ్గొండి: ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2005-06 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు

దుగ్గొండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005–06 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు కలుసుకుని కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. నాటి గురువులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు సాయన్న, కాంతయ్య, కృష్ణారెడ్డి, సాల్మన్‌రాజు, ప్రసాద్, రవి, పూర్వ విద్యార్థులు కిషన్, సుధాకర్, అనిల్, సురేష్, సుమన్, భాస్కర్, మురళి, రామాచారి, కుమార్, యువరాజు, సాగర్, తిరుపతి, స్వప్న, లావణ్య, ధనలక్ష్మీ, మమత, సంధ్య, స్రవంతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వజ్రోత్సవ వేడుకల కమిటీ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారం జెడ్పీ పాఠశాల వజ్రోత్సవ వేడుకలను నిర్వహించడానికి ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. 1997–2022 వరకు పాఠశాలలో చదివిన పలు బ్యాచ్‌లకు సంబంధించిన వంద మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నట్లు హెచ్ఎం సుజాత తెలిపారు. వజ్రోత్సవ వేడుకల నిర్వహణ కోర్ కమిటీ కన్వీనర్‌గా హెచ్ఎం. సుజాత, కో కన్వీనర్‌గా ఎస్ఎంసీ కోఆప్షన్ మెంబర్ కొక్కొండ శ్రీకాంత్, సభ్యులుగా కొట్టె ముత్తిలింగం, కటకం పెంటయ్య, గట్టు జీవన్‌కుమార్, కొమ్ముల సురేందర్, ఎంజీఎం ఆస్పత్రి జనరల్ సర్జన్ గాదె వేణు, పర్ష మోహన్, సంకతాల సమ్మయ్య, కొమ్ముల భిక్షపతి నియమితులైనట్లు హెచ్ఎం తెలిపారు. కాగా ఈ కమిటీ ఏర్పాటుపై గ్రామంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

సిల్వర్‌జూబ్లీ అనుబంధం !

మండలంలోని ఎలుకుర్తిహవేలి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1997–98 బ్యాచ్‌కు చెందిన 25 ఏళ్ల నాటి విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో తమ అనుబంధాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు కరుణాకర్, ఎల్లయ్య, జయలక్ష్మి, విజయ్‌కుమార్, రమాదేవి, అబ్రహం, సత్యనారాయణలను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు గంగదారి అశోక్, కేపీ రాజు, బిల్ల రమేశ్, కవిత, రవీందర్, నాగరాజు, హిమబిందు, యమున, తిరుపతి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

సంత్ రవిదాస్ జయంతి



వర్ధన్నపేట : మండలంలోని కట్ర్యాలలో సంత్ రవిదాస్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని దళితశక్తి ప్రోగ్రాం(డీఎస్‌పీ) ఆధ్వర్యంలో ఆదివారం ఆయన చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేయడంతో పాటు పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బర్ల నాగేష్, పూరెల్ల రమేష్, మేకల సుమన్, మురళికృష్ణ, గారె వెంకటస్వామి, తుమ్మల ప్రశాంత్, తూల్ల హరీష్, బూడిద అశోక్, కంజర్ల రంజిత్‌కుమార్, మంద సతీష్, కొమ్మాలు, మల్లేశ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.